# గంజాయి రహిత జిల్లా నిర్మాణానికి సిబ్బంది ప్రతి ఒక్కరు కృషి చేయాలి



- టీజీఎస్పీ సిబ్బందికి ప్రత్యేక వంటగది ప్రారంభం
- మండలంలో నేరాల నియంత్రణకు పటిష్టమైన గస్తీ నిర్వహించాలి
- అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలి
- సిసిటిఎన్ఎస్ లో రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలి
- సాయంత్రం సమయాలలో ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించాలి




శుక్రవారం 19 జూన్ 2026 పేజీలు : 16


# ప్లాస్టిక్ ముప్పుతో ప్రపంచం ఆగం



- జిల్లాలో ప్లాస్టిక్పై అవగాహన కరువు నిషేధం అమలులో అధికారుల నిర్లక్ష్యం
- విచ్చలవిడిగా సాగుతున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం
- పొన్కల్ గ్రామంలో గత విడిసి తగు చర్యలు చేపట్టిన ప్రస్తుతం శూన్యం

పస్తుతం ప్లాస్టిక్ వినియోగం ప్రజల దైనందిన జీవితంలో విడదీయరాని భాగంగా మారిపో యింది. ఉదయం పాల ప్యాకెట్ల నుంచి రాత్రి ఆహార పదార్థాల ప్యాకింగ్ వరకు ప్రతి అవసరానికి ప్లాస్టిక్‌నే ఆధారపడుతున్నారు. అయితే సౌకర్యం పేరుతో పెరుగుతున్న ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికే కాకుండా మానవ ఆరోగ్యానికి కూడా తీవ్ర ముప్పుగా పరిణమిస్తోంది. ముఖ్యంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం జిల్లాలో రోజురోజుకు పెరుగుతుండగా, దీనిని అరిక ట్టాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు నేలలో కలిసి పోకుండా వందల సంవత్సరాల పాటు అలాగే ఉండిపోతాయి. ఫలితంగా భూసారం దెబ్బతినడంతో పాటు వ్యవసాయ భూముల ఉత్పాదకత కూడా తగ్గిపోతుంది. వర్షపు నీటితో కలిసి చెరువులు, వాగులు, నదుల్లోకి చేరే ప్లాస్టిక్ వ్యర్థాలు జలచరాల మనుగడకు ప్రమాదంగా మారుతున్నాయి. ప్లాస్టిక్ కాల్చడం వల్ల విడుదలయ్యే విషపూరిత వాయువులు వాతావరణ కాలుష్యానికి దారితీస్తున్నాయి. ఇవి శ్వాసకోశ వ్యాధులు, ఊపిరితిత్తుల సమస్యలు, గుండె సంబంధిత వ్యాధులు, క్యాన్సర్ వంటి ప్రమాదకర అనారోగ్యాలకు కారణమవు తున్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# ధాబాలలో అసాంఘిక కార్య కలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు




- ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవ న్ రెడ్డి ప్రతి ధాబాలో సీసీటీవీ కెమెరా లు ఏర్పాటు చేసుకోవాలి
- ధాబాలలో మద్యం గంజాయి, సేవించడం అమ్మడం నిషేధం ఉల్లంఘించిన ఓనర్లపై, నిర్వా హకులపై కేసులు తప్పవు
- మద్యం సేవించి వాహనాలు నడపడం, జాతీయ రహదారులపై పార్కింగ్ వల్లే ప్రమా దాలు సంభవిస్తాయి

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి పరిరక్షించి పర్యావరణాన్ని కాపాడాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లా రెబ్బెన మండల కేంద్రంలో అటవీ క్షేత్ర అధికారి కార్యాలయ ఆవరణలో అటవీశాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవం



## బీఆర్ఎస్వీ నేతల ముందస్తు అరెస్ట్



రామకృష్ణాపూర్,జూన్ 18 (ప్రజా జ్యోతి):తెలంగాణ రాష్ట్ర విద్యార్థి సంఘాలు, నిరుద్యోగుల ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నేపథ్యంలో బీఆర్ఎస్వీ పట్టణ అధ్యక్షుడు జిలకర మహేష్, జిల్లా నాయకులు నస్పూర్ శివ, కంపల్లి శ్రీకాంత్‌లను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించడంలో ప్రభుత్వం జాప్యం చేస్తోందని ఆరోపించారు. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను అణచివేయలేరని, విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.

## గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి.ఎమ్మెల్యే బొజ్జు పటేల్



ఖానాపూర్ నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు, సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తానని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. జన్నారం మండలం లోని పొనకల్ గ్రామపంచాయతీ లో ఉన్న కొత్త పుట్టిగూడ గ్రామంలో రూపాయలు 20 లక్షలతో నిర్మించబోయే సిసి రోడ్డు నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారికి రెండవ విడతలో ఇందిరమ్మ ఇల్లు అందచేస్తామని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఎవరికి కూడా డబ్బులు ఇవ్వకూడదని, ఎవరైనా అధికారులు గానీ, నాయకులు గానీ డబ్బులు అడిగితే నా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అంతకుముందు పుట్టిగూడ గిరిజనులు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ డప్పుల్లతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కు సుష్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ అప్పాల జలపతి,మండల అధ్యక్షుడు నందు నాయక్,జిల్లా నాయకులు సయ్యద్ ఇసాక్, ముజాఫర్ అలీఖాన్,రియాజోద్దీన్,ఈ.ఓ రాహుల్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు

## 108 అంబులెన్స్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన పీఎం సామ్రాట్



జన్నారం,జూన్18(ప్రజాజ్యోతి) జన్నారం మండలం 108 అంబులెన్స్‌ను పీఎం సామ్రాట్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంబులెన్స్‌లోని పరికరాలు, మందులను పరిశీలించి, అప్రమత్తంగా ఉండడం తదితర సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జన్నారం మండల ప్రజలు 108 సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. అత్యవసర సమయంలో 108కు వెంటనే ఫోన్ చేయాలని సూచించారు. ఈ తనిఖీలో 108 సిబ్బంది ఈఎంటి జె.రమేష్, పైలట్ హరీష్ కుమార్ పాల్గొన్నారు.

# జాబ్ క్యాలెండర్ హామీ అమలు చేయకపోవడం రాజ్యాంగ ఉల్లంఘనే

### బీసీ తెలంగాణ రాష్ట్ర మహిళా కన్వీనర్, న్యాయవాది పేరం అలేఖ్య



**మంచిర్యాల, 18, జూన్ (ప్రజాజ్యోతి):** జాబ్ క్యాలెండర్ పేరుతో ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకపోవడం రాజ్యాంగ ఉల్లంఘనతో సమానమని బీసీ తెలంగాణ రాష్ట్ర మహిళా కన్వీనర్, న్యాయవాది పేరం అలేఖ్య విమర్శించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం వారి రాజ్యాంగ హక్కులను కాలరాస్తోందని ఆమె ఆరోపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 16 ప్రకారం ప్రతి పౌరుడికి ఉద్యోగ అవకాశాల్లో సమానత్వం ఉండాలని, ఆర్టికల్ 21 ప్రకారం జీవనోపాధి హక్కు ప్రతి వ్యక్తికి కల్పించబడిందని, ఎన్నికల మేనిఫెస్టోలో జాబ్ క్యాలెండర్ పేరుతో ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం వల్ల నిరుద్యోగుల్లో తీవ్ర నిరాశ నెలకొందన్నారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చట్టం -- 2014 ప్రకారం ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ నిబంధనల ప్రకారం ఆయా వర్గాలకు కేటాయించిన కోటా ప్రకారం ఉద్యోగాలను భర్తీ చేయాల్సి ఉంటుందని తెలిపారు. అయితే అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్నా జాబ్ క్యాలెండర్ విడుదల చేయకపోవడం, ఉద్యోగ నోటిఫికేషన్ల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఆందోళనకరమన్నారు. ఎన్నికల సమయంలో ప్రతి ఆరు నెలలకు ఒక నోటిఫికేషన్, సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు ఆ మాట నిలబెట్టుకోకుండా నిరుద్యోగులను నిరాశకు గురిచేస్తున్నారని ఆమె ఆరోపించారు. ఉద్యోగాలు అడిగే యువతపై పోలీసులతో అణచివేత చర్యలు చేపట్టడం బాధాకరమన్నారు. వెంటనే ఆర్టికల్ 16(4) ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సంబంధించిన బ్యాక్లాగ్ పోస్టులతో పాటు జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, ప్రతి ఆరు నెలలకు ఒకసారి నోటిఫికేషన్లు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. హామీల అమలులో జాప్యం చేస్తున్న ప్రతి రోజుకు నిరుద్యోగ యువతకు పరిహారం చెల్లించాలని, లేనిపక్షంలో రాజ్యాంగబద్ధమైన హక్కుల సాధన కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కొట్టె నటేశ్వర్‌తో పాటు వివిధ బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలి






జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు

**మంచిర్యాల, 18, జూన్ (ప్రజాజ్యోతి):** జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు అధికారులను ఆదేశించారు. జిల్లాలోని మంచిర్యాల రాజస్వ మండలాధికారి కార్యాలయం, బెల్లంపల్లి తహసిల్దార్ కార్యాలయాలను బి సెక్షన్ సూపరింటెండెంట్‌తో కలిసి సందర్శించిన ఆయన, ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం, సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం, భూభారతి పెండింగ్ దరఖాస్తులు, భూ సేకరణకు సంబంధించిన అంశాలపై గురువారం కార్యాలయ సిబ్బందితో సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 25వ తేదీ నుంచి చేపట్టనున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించేందుకు బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటిని సందర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారంలో భాగంగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వ నిబంధనల మేరకు చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు భూభారతి పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, విరాసత్ తదితర సేవల ద్వారా భూ సంబంధిత సేవలను నిబంధనల ప్రకారం వేగవంతంగా అమలు చేస్తున్నట్లు వివరించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని, భూ సేకరణ ప్రక్రియలో భూములు కోల్పోయిన రైతులకు నిబంధనల ప్రకారం నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని, కార్యాలయానికి వచ్చే ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, సర్టిఫికెట్లను నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత గడువులోగా జారీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యోగతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం.




మందమర్రి, జూన్ 18(ప్రజాజ్యోతి):యోగ సాధన ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సాధించడంతో పాటు అనేక రకాల రుగ్మతలను నివారించుకోవచ్చని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ సోత్కు సుదర్శన్, డైరెక్టర్ పుస్కూరి నర్సింగరావు, చైర్‌పర్సన్ పోలు శ్రీనివాస్ పేర్కొన్నారు.మందమర్రి విలేజ్‌లోని రామాలయం సమీపంలో నిర్వహిస్తున్న ఉచిత యోగ శిక్షణ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. నర్సింగరావు ప్రణతి దంపతుల ఆధ్వర్యంలో శ్రీమతి మీనాక్షి యోగ, పిరమిడ్ ధ్యాన శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ యోగ పట్ల ఆసక్తి పెంపొందించుకుని దానిని నిత్య జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. యోగ సాధన వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడ టంతో పాటు జీవనశైలి సంబంధిత వ్యాధులను కూడా నియంత్రించుకోవచ్చని వివరించారు.యోగ శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా మందమర్రి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శిక్షణలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రదానం చేశారు. అలాగే శిక్షణలో పాల్గొన్న చిన్నారులందరికీ యోగ పట్ల మరింత ఆసక్తి పెంపొందించే ఉద్దేశంతో ప్రోత్సాహక బహుమతులు అందజే శారు.ఈ కార్యక్రమంలో యోగ మాస్టర్లు కొంపెల్లి లలిత, మీనాక్షి, లయన్స్ క్లబ్ కార్యదర్శి జాకీర్ హుస్సేన్, తాడికొండ లూథర్ భూపాల్, బింగి రాజన్న, ఆలయ పూజారి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ వినోద్ చేతుల మీదుగా సీసీ రోడ్డు పనుల ప్రారంభం

**మౌలిక సదుపాయాల కల్పనలో చిల్లిటిగూడ ముందడుగు**






ఆసిఫాబాద్, జూన్ 18 ప్రజా జ్యోతి ఆసిఫాబాద్ మండలంలోని చిల్లటిగూడ గ్రామపంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) కింద రూ.3 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గురువారం గ్రామ సర్పంచ్ వినోద్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా మౌలిక సదుపాయాల కల్పనకు గ్రామపంచాయతీ నిరంతరం కృషి చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, ఉపాధి హామీ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# రైతులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

### టీఆర్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాంటెంకి



**మంచిర్యాల, 18, జూన్ (ప్రజాజ్యోతి):** ఆరు గాలం కష్టపడి పండించిన పంటను కొనుగోలు చేయాలని ఆందోళన చేసిన రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా కేసులు నమోదు చేయడాన్ని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాంటెంకి తీవ్రంగా ఖండించారు. గత నెల 20న వర్షాలు కురిసే పరిస్థితులు ఉండటంతో ధాన్యం తడిసిపోయే ప్రమాదం ఉందని, వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని గొల్లపల్లి గ్రామానికి చెందిన రైతులు రోడ్డుపై ధాన్యపు బస్తాలతో బైఠాయించి ధర్నాకు దిగారని తెలిపారు. అనంతరం మండల అధికారుల హామీతో రైతులు తమ నిరసనను విరమించుకున్నారని తెలిపారు .అయితే గుట్టుచప్పుడు కాకుండా అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లతో మూడు వారాల తర్వాత ఆరుగురు రైతులపై అక్రమంగా కేసులు నమోదు చేశారని ఆయన ఆరోపించారు. కేసులు నమోదైన వారిలో ఒక రైతు నాగ్‌పూర్‌లో ఉన్నప్పటికీ అతనిపై కూడా కేసు నమోదు చేయడం అన్యాయమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. రైతులపై కుట్రపూరితంగా నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేయాలని శ్రీనివాస్ రాంటెంకి డిమాండ్ చేశారు. రైతుల పంటను సకాలంలో కొనుగోలు చేయడంలో జాప్యం చేయడమే కాకుండా, తమ సమస్యల పరిష్కారం కోసం నిరసన తెలిపిన రైతులపై కేసులు నమోదు చేయడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు.

# రాజంపేటలో సైడ్ డ్రైన్ పనులకు శ్రీకారం

### గ్రామాభివృద్ధే లక్ష్యం: సర్పంచ్ బుర్స పోచయ్య



**ఆసిఫాబాద్ జూన్ 18 ప్రజా జ్యోతి** గ్రామాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ రాజంపేట గ్రామపంచాయతీ పరిధిలోని 10వ వార్డు పైకాలజీ నగర్‌లో సైడ్ డ్రైన్ నిర్మాణ పనులను గురువారం ఘనంగా ప్రారంభించారు. గ్రామంలో వర్షపు నీటి నిల్వ సమస్యను నివారించి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ఈ పనులు చేపట్టినట్లు సర్పంచ్ బుర్స పోచయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గులాం జావిద్, నిర్మల, నానయ్య, వేణు, కిషోర్‌తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు. డ్రైన్ నిర్మాణం పూర్తయిన అనంతరం వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించి, ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణం ఏర్పడుతుందని వారు పేర్కొన్నారు.గ్రామంలో అభివృద్ధి పనులను దశలవారీగా చేపట్టి ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు.

# వాంకిడిలో ఎరువుల అక్రమ విక్రయాలు

### : చర్యలు తీసుకోవాలి

### బిల్లులు ఇవ్వని ఎరువుల వ్యాపారులపై చర్యలు కోరిన దినకర్

### ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి: సీపీఎం




**ఆసిఫాబాద్ జూన్ 18 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలో కొందరు ఎరువుల వ్యాపారులు రైతులకు అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తూ మోసం చేస్తున్నారని, దీనిపై వ్యవసాయ శాఖ అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దుర్గం దినకర్ డిమాండ్ చేశారు.ఆయన మాట్లాడుతూ, రైతులు కొనుగోలు చేసిన ఎరువులకు బిల్లులు ఇవ్వకుండా దుకాణదారులు నిరాకరిస్తున్నారని ఆరోపించారు. అలాగే ఫోన్‌పే, గూగుల్ పే వంటి డిజిటల్ చెల్లింపులను అంగీకరించకుండా నగదు రూపంలో డబ్బులు చెల్లిస్తేనే యూరియా విక్రయిస్తున్న పరిస్థితులు మండలంలో ఉన్నాయని తెలిపారు. ఇలాంటి అక్రమాలు జరుగుతున్నప్పటికీ మండల వ్యవసాయ అధికారి పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, అధిక ధరలకు విక్రయాలు, బిల్లుల జారీ లోపాలు వంటి అంశాలపై విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# హాజీపూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన మంచిర్యాల డీసీపీ

ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకోవాలి..

సమాచార వ్యవస్థను పటిష్ఠం చేయాలి డీసీపీ ఎగ్గడి భాస్కర్






**మంచిర్యాల, 18, జూన్ (ప్రజాజ్యోతి):** రామగుండం పోలీస్ కమిష నరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్‌లో ఉన్న హాజీపూర్ పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీలలో భాగంగా మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ రవీందర్, ఎస్ఐ కిరణ్ కుమార్‌లు పుష్పగుచ్ఛం అందించి ఆయనకు స్వాగతం పలి కారు. అనంతరం డీసీపీ పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. తనిఖీల్లో భాగంగా ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన డీసీపీ, రిసెప్షన్ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం స్టేషన్ రైటర్, సీసీటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడి ఆన్‌లైన్‌లో కేసుల వివరాల నమోదు, అప్‌లోడ్ ప్రక్రియపై వివరాలు తెలుసుకున్నారు. అలాగే పెండింగ్ కేసుల ఫైళ్లు, క్రైమ్ రికార్డులు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నమోదైన కేసులు, దర్యాప్తు పురోగతి, పెండింగ్‌లో ఉన్న వ్యవహారాలపై సీఐ రవీందర్, ఎస్ఐ కిరణ్ కుమార్‌లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీసీపీ ఎగ్గడి భాస్కర్ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ అప్ర మత్తంగా ఉండాలని సూచించారు. సీసీ కెమెరాల ఫుటేజీని నిరంత రం పర్యవేక్షిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. గ్రామ పోలీసు అధికారి వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రతి పోలీసు కానిస్టే బుల్ గ్రామ పోలీసు అధికారిగా గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకోవడంతో పాటు సమాచార వ్యవస్థ ను బలోపేతం చేసుకోవాలని సూచించారు. ప్రజల్లో చట్టాలపై, సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై, సైబర్ నేరాల పట్ల అప్రమత్తతపై అవగా హన కల్పించాలని, మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలని తెలిపారు. అదేవిధంగా రహదారి భద్రత, ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్, సీటు బెల్టు ధరించడం యొక్క ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, వాటి అవసరంపై ప్రజలు, వ్యాపారుల్లో చైతన్యం పెంపొందించాలని తెలిపారు. హాజీపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు, గ్రామపంచాయతీలు, జాతీయ రహదారి ప్రాంతాల్లో ప్రమాదాల నివారణ కోసం నేషనల్ హైవే అథారిటీతో పాటు ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ చర్యలు కొనసాగుతున్నాయని డీసీపీ పేర్కొన్నారు. అసాంఘిక కార్యక లాపాల నియంత్రణ కోసం రాత్రి పెట్రోలింగ్‌ను మరింత సమర్థవం తంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించిన డీసీపీ, హాజీపూర్ పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్ఐల ఆధ్వర్యంలో ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని అభినందించారు. ఇదే స్ఫూర్తితో మరింత నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ తనిఖీలలో ఏసీపీ ప్రకాశ్, సీఐ రవీందర్, ఎస్ఐ కిరణ్ కుమార్‌లతో పాటు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్.పి.జి. వినియోగదారులు బ్యాంకు ఖాతాలను ఆధార్‌తో అనుసంధానం చేసుకోవాలి

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు**

**మంచిర్యాల, 18, జూన్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లాలోని ఎల్.పి.జి. వినియోగదారులు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రత్యక్ష లబ్ధి బదిలీ (డీబీటీఎల్--పహల్) పథకం ద్వారా గ్యాస్ రాయితీని నిరంతరంగా పొందేందుకు తమ బ్యాంకు ఖాతాలను ఆధార్‌తో అనుసంధానం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు తెలిపారు. ఎల్.పి.జి. వినియోగదారుల బ్యాంకు ఖాతాలను ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో అనుసంధానం చేసే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటివరకు తమ బ్యాంకు ఖాతాలను ఆధార్‌తో అనుసంధానం చేయని వినియోగ దారులు ఈ నెల 30వ తేదీ లోపు తప్పనిసరిగా ఆ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. నిర్ణీత గడువులోగా బ్యాంకు ఖాతాలను ఆధార్‌తో అనుసంధానం చేయని వినియోగదారులకు గ్యాస్ రాయితీ జమ కావడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని , అయితే ఎల్.పి.జి. రీఫిల్ సేవలు మాత్రం యథావిధిగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. రేషన్ కార్డుదారులు ఈ-కేవైసీ పూర్తి చేయాలని, జిల్లాలోని రేషన్ కార్డుదారులందరూ తప్పనిసరిగా ఈ-కేవైసీ పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ తెలిపారు. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు సక్రమంగా అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని



పేర్కొన్నారు. ప్రతి రేషన్ కార్డులో ఉన్న సభ్యులందరూ ఈ-కేవైసీ పూర్తి చేయడం తప్పనిసరి అని తెలిపారు. రేషన్ కార్డుల్లో సభ్యుల వివరాల పారదర్శకతను నిర్ధారించేందుకు, నకిలీలను నిరోధించేందుకు, అర్హత కోల్పోయిన వారిని గుర్తించి రికార్డులను నవీకరించేందుకు ఈ-కేవైసీ ప్రక్రియ ఉపయోగపడుతుందని వివరించారు. ఇప్పటివరకు ఈ-కేవైసీ చేయించుకోని రేషన్ కార్డుదారులు తమ సమీపంలోని రేషన్ దుకాణాలను సందర్శించి, అక్కడ ఏర్పాటు చేసిన ఈ-పీఓఎస్ యంత్రం ద్వారా వెంటనే ఈ ప్రక్రియ పూర్తి చేయించుకోవాలని సూచించారు.

## ప్రజల సౌకర్యార్థం సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**ఆసిఫాబాద్ జూన్ 18 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని కోమటిగూడ గ్రామపంచాయతీలో ప్రజల రాకపోకలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) కింద రూ.4 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ పనులను సర్పంచ్ మోతిరాం, ఉపసర్పంచ్ విజయ్ శుభారంభం చేశారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు గ్రామపంచాయతీ కట్టుబడి ఉందని వారు తెలిపారు. రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, ఉపాధి హామీ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## బొగ్గు గని పెన్షనర్ల సమస్యలకు పరిష్కారం

**ఎస్‌బీఐ, సీఎంపీఎఫ్ఓ కీలక నిర్ణయాలు**


బొగ్గు గని పెన్షనర్ల సమస్యలకు పరిష్కారం - ఎస్‌బిఐ, సీఎంపీఎఫ్ఓ కీలక నిర్ణయాలు

**మంచిర్యాల, 18, జూన్ (ప్రజాజ్యోతి):** బొగ్గు గని పెన్షనర్లకు మెరుగైన, వేగవంతమైన మరియు పారదర్శక సేవలు అందించేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ), కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (సీఎంపీఎఫ్ఓ) అధికారులు గురువారం కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పెన్షన్ చెల్లింపుల్లో జాప్యాలు లేకుండా, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా ప్రత్యేక చర్యలకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు ఎస్‌బిఐ, సీఎంపీఎఫ్ఓ అధికారుల మధ్య జరిగిన సమావేశంలో పలు అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. పెన్షన్ చెల్లింపులు సకాలంలో జరిగేలా చర్యలు చేపట్టడంతో పాటు, పెన్షనర్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కో కుండా సమన్వయ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం సీఎంపీఎఫ్ఓ ప్రాంతీయ కార్యాలయాలు, ఎస్‌బిఐ అధికారులతో కలిసి ప్రత్యేక వాట్సాప్ గ్రూప్‌ను ఏర్పాటు చేయనున్నారు. దీని ద్వారా పెన్షన్ చెల్లింపులు, ఖాతాలకు సంబంధించిన ఫిర్యాదులు మరియు ఇతర సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించేందుకు అవకాశం కలుగుతుందని అధికారులు తెలిపారు. అదేవిధంగా పెన్షనర్లకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నారు. ఈ శిబిరాల ద్వారా బ్యాంకింగ్ సేవలు, డిజిటల్ లావాదేవీలు, కొత్త నిబంధనలు, విధానాలు, పెన్షన్ సేవలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని అందించనున్నట్లు వెల్లడించారు. డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సమర్పణ ప్రక్రియను సులభతరం చేయడం, పెన్షనర్లు రోజువారీగా ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి ప్రత్యేక మార్గదర్శకాలను కూడా జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ చర్యల ద్వారా పెన్షనర్లకు మరింత సులభమైన, పారదర్శకమైన మరియు సమర్థవంతమైన సేవలు అందించడమే లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్‌బిఐ ఉప మహాప్రబంధకులు, ప్రాంతీయ అధికారులు, సీఎంపీఎఫ్ఓ ప్రాంతీయ కమిషనర్లు, ఆర్థిక అధికారులు తదితరులు పాల్గొని పెన్షనర్ల సంక్షేమానికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నది

**సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందేలా అనేక పథకాలను అమలు చేస్తున్నాము**

**బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి**

**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 ఏళ్ల సుపరిపాలన కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల సమావేశం**





**మంచిర్యాల, 18, జూన్ (ప్రజాజ్యోతి):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుండగా, సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందేలా అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 ఏళ్ల విజయవంతమైన పరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో విశ్వకర్మ, ముద్ర లోన్ తదితర కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో గురువారం మంచిర్యాల బిజెపి కార్యాలయంలో ప్రత్యేక సమావేశంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి హాజరై, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి విస్తృతంగా వివరించారు. ముఖ్యంగా విశ్వకర్మ, ముద్ర లోన్ తదితర పథకాల ద్వారా స్వయం ఉపాధి, ఆర్థిక సాధికారత, సామాజిక అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని ఆయన వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుండగా, సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందేలా అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు మద్దతు అందించడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. విశ్వకర్మ, ముద్ర వంటి పథకాల ద్వారా చిన్న వ్యాపారులు, చేతివృత్తిదారులు, స్వయం ఉపాధి పొందే వర్గాలకు ప్రోత్సాహం అందిస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షుడు నాగునూరి వెంకటేశ్వర్ గౌడ్, రాష్ట్ర ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి గాజుల ముఖేష్ గౌడ్, ఎనగందుల కృష్ణమూర్తి, ఆకుల అశోక్ వర్ధన్, రంగా శ్రీశైలం, నంపెల్లి శ్రీనివాస్, కొండ మురళి, జయరాం రావు తదితర నాయకులు, కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అక్రిడేషన్‌తో పాటు సంక్షేమ భరోసా

**పాత్రికేయులకు రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు ప్రారంభం**

**జిల్లా పౌరసంబంధాల అధికారి వై. సంపత్ కుమార్**



**ఆసిఫాబాద్, జూన్ 18** ప్రజా జ్యోతి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 2026--2028 సంవత్సరాలకు సంబంధించిన నూతన అక్రిడేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభమైందని జిల్లా పౌరసంబంధాల అధికారి వై. సంపత్ కుమార్ తెలిపారు. జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో నిర్వహిస్తున్న ఈ ప్రక్రియలో అక్రిడేషన్ కార్డులతో పాటు జిల్లాలోని పాత్రికేయు లందరికీ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కూడా చేపట్టినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాత్రికేయుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. సభ్యత్వం ద్వారా అత్యవసర వైద్య సహాయం, ప్రమాద సమయంలో ఆర్థిక భరోసా, సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం వంటి పలు ప్రయోజనాలు పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా ప్రతినిధులందరూ తమ అక్రిడేషన్ కార్డులను స్వీకరించడంతో పాటు రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు. పాత్రికేయుల భద్రత, ఆరోగ్యం, సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో అవసరమైన సమయంలో సహాయ సహకారాలు అందించడంలో రెడ్ క్రాస్ సభ్యత్వం ఉపయోగపడుతుందని అధికారులు పేర్కొన్నారు. అక్రిడేషన్ ప్రక్రియతో పాటు సంక్షేమ కార్యక్రమాలను అనుసంధానం చేయడం ద్వారా పాత్రికేయులకు మరింత ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. "అక్రిడేషన్‌తో పాటు సంక్షేమ భరోసా" లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి జిల్లాలోని పాత్రికేయుల నుంచి మంచి స్పందన లభిస్తున్నట్లు జిల్లా పౌరసంబంధాల అధికారి వెల్లడించారు.

## నేడు బీజేపీ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ఏరియాలో " సింగరేణి భరోసా" కార్యక్రమం

**మంచిర్యాల, 18, జూన్ (ప్రజాజ్యోతి ):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి ప్రాంతంలో కార్మికుల సమస్యలు, మౌలిక వసతులు, అవినీతి అంశాలపై భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో "సింగరేణి భరోసా" కార్యక్రమాన్ని నేడు (జూన్ 19) నిర్వహించనున్నట్లు బీజేపీ తెలంగాణ మీడియా ప్యానలిస్ట్, మంచిర్యాల జిల్లా మీడియా ఇన్‌చార్జ్ తులా ఆంజనేయులు తెలిపారు . బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెర్రబెల్లి రఘునాథ్, జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర గౌడ్ ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు ఎస్ఆర్పీ-ఓసీ, ఎస్ఆర్పీ-3 ప్రాంతాల్లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహేశ్వర్ రెడ్డి హాజరు కానుండగా, బీజేపీకి చెందిన ఏడుగురు ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలు కూడా పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. సింగరేణిలో జరుగుతున్న అవినీతి, కార్మికుల సమస్యలు, వారి సంక్షేమం, మౌలిక సదుపాయాలపై నాయకులు కార్మికులతో సమావేశమై చర్చించనున్నట్లు వి వరించారు. నస్పూర్ సింగరేణి గెస్ట్ హౌస్ నుంచి ఉదయం 11 గంటలకు కార్యక్రమం ప్రారంభమై, ఎస్ఆర్పీ ఓసీ, ఎస్ఆర్పీ-3 గనుల ప్రాంతాల్లో ఎమ్మెల్యేలు పర్యటించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్మికులు, పార్టీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

## వాంకిడిలో ఎరువుల దందాపై ఆరోపణలు.. వ్యవసాయ శాఖ మౌనం ఎందుకు?

**రైతులను దోచుకుంటున్న ఎరువుల దుకాణాలు.. అధికారులు చూస్తూ ఊరుకుంటున్నారా?**

**కొమురం భీం జిల్లా ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ జూన్ 18** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలో కొందరు ఎరువుల దుకాణదారులు ఎరువులను నిర్ణీత ధరల కంటే అధిక ధరలకు విక్రయిస్తూ రైతులను మోసం చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. రైతులు కొనుగోలు చేసిన ఎరువులకు బిల్లులు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారని, ఫోన్‌పే, గూగుల్ పే వంటి డిజిటల్ చెల్లింపులను అంగీకరించకుండా నగదు రూపంలో డబ్బులు చెల్లిస్తేనే యూరియా అందిస్తున్న పరిస్థితులు నెలకొన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ సీజన్‌ను ఆసరాగా చేసుకుని కొందరు వ్యాపారులు రైతుల బలహీనతను లాభాల కోసం వినియోగించుకుంటున్న ప్పటికీ, మండల వ్యవసాయ అధికారి మాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. రైతులు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా క్షేత్రస్థాయిలో తనిఖీలు లేకపోవడం, అక్రమాలకు అడ్డుకట్ట పడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఎరువుల విక్రయాల్లో పారదర్శకత లేకపోవడం, బిల్లులు ఇవ్వకపోవడం, డిజిటల్ చెల్లింపులను తిరస్కరించడం వంటి అంశాలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న దుకాణదారులపై కఠిన చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం దినకర్ మాట్లాడుతూ, వాంకిడి మండలంలో ఎరువుల దుకాణాల అక్రమాలపై వ్యవసాయ శాఖ వెంటనే ప్రత్యేక దృష్టి సారించాలని, రైతుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## మందమర్రి ప్రెస్ క్లబ్ నూతన కమిటీకి బిఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకుల ఘన సన్మానం



**మందమర్రి, టౌన్ జూన్ 18 ప్రజా జ్యోతి:**మందమర్రి ప్రెస్ క్లబ్‌కు నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు గజ్జల చందర్, ప్రధాన కార్యదర్శి సలాముద్దీన్, కోశాధికారి సకినాల శంకర్ కమిటీ సభ్యులను టీఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘం టీబీజీకేఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. స్థానిక టీబీజీకేఎస్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు జై రవీందర్, మేడిపల్లి సంపత్ పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజానికి దర్పణంలాంటి వారని, ప్రజా సమస్యలను ప్రభుత్వాలు, అధికారుల దృష్టికి తీసుకెళ్లడం లో మీడియా కీలక పాత్ర పోషిస్తోందన్నారు. నిష్పాక్షిక వార్తలతో ప్రజలకు సమాచారాన్ని అందిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో పాత్రికేయుల సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు మీడియా అభివృద్ధితో పాటు జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. తమపై ఉంచిన నమ్మకానికి పాత్రికేయ మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ అందరి సహకారంతో ప్రెస్ క్లబ్‌ను మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు, బి ఆర్ ఎస్ నాయకులు, కార్మికులు, సభ్యులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మణుగూరు ఏరియాలో పర్యటించిన సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి. వెంకన్న జాదవ్





**మణుగూరు, 18, జూన్ (ప్రజా జ్యోతి):**సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) అండ్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న జాదవ్ ఐఆర్టీఎస్ మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మణుగూరు ఏరియా లోని పీకే ఓసి–4 ఉపరితల గనిని సందర్శించి అక్కడి బొగ్గు ఉత్పత్తి, రవాణా వ్యవస్థ పనితీరును సమీక్షించారు. గనిలో అమల వుతున్న బొగ్గు రవాణా విధానం, బొగ్గు నాణ్యత ప్రమాణాలు, ఉత్పత్తి మరియు రవాణా కార్యకలాపాలపై అధికారులు అందించిన వివరాలను ఆయన పరిశీలించారు. అలాగే గనిలో అమలవుతున్న భద్రతా చర్యలు, కార్యాచరణ సామర్థ్యం, నిర్వహణ విధానాలను సమగ్రంగా సమీక్షించారు. సంస్థ లక్ష్యాల సాధనలో నాణ్యత, భద్రత, సమర్థవంతమైన నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు

ఎరువులు, విత్తనాల దుకాణంపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

స్టాక్ రిజిస్టర్ల నిర్వహణలో నిర్లక్ష్యంపై యజమానికి హెచ్చరిక



**ఆసిఫాబాద్, జూన్ 18 ప్రజా జ్యోతి** రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని జిల్లా కలెక్టర్ కె. హరిత తెలిపారు. గురువారం ఆసిఫాబాద్ మండలం బురుగూడా గ్రామంలోని కళావతి ట్రేడర్స్ ఫర్టిలైజర్ షాప్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలో ఉన్న పత్తి విత్తనాల ప్యాకెట్లు, ఎరువుల నిల్వలను పరిశీలించిన కలెక్టర్ స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. విత్తనాలు, ఎరువుల స్టాక్ వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయకపోవడంపై యజమానిని మందలించారు. అందుబాటులో ఉన్న స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేయడంతో పాటు దుకాణంలో ఏర్పాటు చేసిన బోర్డుపై స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులను మోసం చేసే విధంగా నకిలీ పత్తి విత్తనాల విక్రయాలను ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదన్నారు. నకిలీ విత్తనాల విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ప్రభుత్వం నిషేధించిన గడ్డి మందులు లేదా ఇతర వ్యవసాయ రసాయనాలను విక్రయించినా సంబంధిత డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా ఎరువులు, విత్తనాల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు కొనసాగుతా యని, వ్యాపారులు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు.

# కరెంటు షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



**నేరడిగొండ జూన్ 18 (ప్రజాజ్యోతి):**మండలంలోని లింగట్ల గ్రామంలో గురువారం ఉదయం ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. గ్రామానికి చెందిన సబ్లె రంజిత్ (తండ్రి: దందు) నివాస గృహంలో ఒక్కసారిగా కరెంటు షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు చెలరేగాయి. క్షణాల వ్యవధిలోనే మంటలు ఇల్లంతా వ్యాపించాయి. గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై ఇచ్చోడ ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఇచ్చోడ ఫైర్ సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అయితే, అప్పటికే ఇల్లు పూర్తిగా అగ్నికి ఆహుతైంది. నిత్యావసరాలు, బట్టలు, ఇతర సామాగ్రి కాలి బూడిదయ్యాయి. ప్రమాద సమాచారం తెలుసుకున్న రెవెన్యూ ఆర్ఐ మమత, పంచాయతీ సెక్రెటరీ సునీల్ వెంటనే ఘటనా స్థలాన్ని సందర్శించారు. ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి, నష్టాన్ని అంచనా వేశారు. ఈ ప్రమాదంలో సుమారు మూడు లక్షల రూపాయలకు పైగా ఆస్తి నష్టం జరిగినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. బాధితుడికి ప్రభుత్వం తరఫున న్యాయం జరిగేలా చూస్తామని పేర్కొన్నారు. అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయి రోడ్డున పడ్డ బాధితుడు సాబ్లీ రంజిత్‌ను స్థానిక వార్డు సభ్యులు సంతోష్ తదితరులు కలిసి పరామర్శించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధితుడికి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# గ్రామాభివృద్ధికి అధికారులు భాగస్వాములు కావాలి: కలెక్టర్ హరిత

పారిశుద్ధ్యం, నిధుల వినియోగం, ఓటరు జాబితా సవరణపై ప్రత్యేక దృష్టి



**ఆసిఫాబాద్, జూన్ 18 ప్రజా జ్యోతి** జిల్లాలోని గ్రామపంచాయతీల అభివృద్ధిలో అధికారులు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామపంచాయతీల అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, అందుబాటులో ఉన్న నిధులను ప్రణాళి కాబద్ధంగా వినియోగించాలని అధికారులను ఆదేశించారు. 14వ, 15వ ఆర్థిక సంఘం నిధులను పూర్తిస్థాయిలో ఖర్చు చేసి గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలని, త్వరలో ప్రారంభం కానున్న 16వ ఆర్థిక సంఘం నిధుల వినియోగానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హులైన లబ్ధిదారుల ప్రతిపాదనలను త్వరగా పంపించాలని, ఆసరా పింఛన్ల పరిశీలన ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల కోసం గుడిసెల్లో నివసిస్తున్న అర్హుల వివరాలను గుర్తించి నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో ప్రతిరోజూ పారిశుద్ధ్య పనులు చేపట్టా లని, నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించడం తో పాటు సీజ నల్ వ్యాధుల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు, పగటి వేళల్లో వీధి దీపాల నియం త్రణ, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని పేర్కొన్నారు. ఈ నెల 28న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, జూన్ 25 నుంచి జూలై 24 వరకు నిర్వహించే ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించాలని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని కలెక్టర్ హరిత పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్‌రావు, జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, జడ్పీ సీఈవో లక్ష్మీనారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు.

## క్యాతనపల్లి నూతన డీఈగా సాయి కిరణ్



**రామకృష్ణాపూర్,జూన్ 18 (ప్రజా జ్యోతి):** క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా డిప్యూటీ ఇంజనీర్‌గా బాధ్యతలు చేపట్టిన బి. సాయి కిరణ్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ గోడ సెల సంధ్యారాణి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలోని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని చైర్‌పర్సన్ కోరగా, రోడ్లు, డ్రైనేజీ, మౌలిక సదుపాయాల అభివృద్ధికి తన వంతు సేవలు అందిస్తానని సాయి కిరణ్ తెలిపారు.

## 17 సార్లు రక్తదానం చేసిన యువకుడు





**మామడ జూన్ 19 ( ప్రజా జ్యోతి)**రక్తదానం చేసేవాళ్లను ప్రాణదాతలు అంటుంటారు. ఈ దానం ఒక ప్రాణాన్నే కాదు కుటుంబాన్ని రక్షిస్తుంది. ప్రమాదకర పరిస్థితుల్లో అత్యంత అరుదైన ఓ పాజిటివ్ గ్రూప్ రక్తాన్ని దానం చేస్తూ ఎంతో మంది రోగుల ప్రాణాలు కాపాడుతున్నాడు ఓ యువకుడు. తాను 17 సార్లు రక్తదానం చేశానని నిర్మల్ జిల్లా తల్వేద గ్రామానికి చెందిన యువకుడు గుమ్మిడియాల అనిల్ నేత తెలిపారు. కొండాపూర్ గ్రామానికి చెందిన మహిళ కు అనారోగ్య కారణంగా అత్యవసరంగా రక్తం అవసరం ఉండడంతో, మరోసారి రక్తదానానికి ఆయన ముందుకొచ్చారు. రక్తదానం కావాలని సమాచారం అందడంతో..నిర్మల్ లోని బ్లడ్ బ్యాంకులో ఓ పాజిటివ్ రక్తదానం చేశాడు. ఈ రక్తదానంతో ఇప్పటివరకు ఓ పాజిటివ్ రక్తాన్ని 17 సార్లు దానం చేశానని.. ఎదుటివారికి సాయ పడటాన్ని అదృష్టంగా భావిస్తున్నాని చెప్పాడు. గుమిడ్యాల అనిల్ నేతను యువకులు, మిత్రులు, నాయకులు నిర్మల్ డివిజన్ ప్రముఖులు అభినందించారు.

## తిరుమలలో మా ఇంటి బంగారం టీమ్

**తిరుమల :** స్టార్ హీరోయిన్ సమంత నటించిన 'మా ఇంటి బంగారం' సినిమా విడుదలకు సిద్ధమైన వేళ, చిత్ర బృందం తిరుమల శ్రీవారి ఆశీస్సులు తీసుకుంది. గురువారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో చిత్ర యూనిట్ సభ్యులు శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.నటి సమంత, ఆమె భర్త, చిత్ర నిర్మాత అయిన రాజ్ నిడిమోరు, దర్శకురాలు నందిని రెడ్డి, నటి-యాంకర్ శ్రీముఖి తదితరులు స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న చిత్ర బృందానికి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వారికి వేదాశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.నందిని రెడ్డి దర్శకత్వంలో ఫ్యామిలీ యాక్షన్ కామెడీ డ్రామాగా తెరకెక్కిన 'మా ఇంటి బంగారం' చిత్రం జూన్ 19న (శుక్రవారం) ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. సినిమా విడుదలకు ఒక్కరోజు

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

**జిల్లా కలెక్టర్ కె.హరిత**

**ఆసిఫాబాద్ జూన్ 18 ప్రజా జ్యోతి** వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి పరిరక్షించి పర్యావరణాన్ని కాపాడాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లా రెబ్బెన మండల కేంద్రంలో అటవీ క్షేత్ర అధికారి కార్యాలయ ఆవరణలో అటవీశాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవంలో భాగంగా జిల్లా అటవీ శాఖ అధికారి బాలమణి తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచి పర్యావరణాన్ని రక్షించుకోవాలని తెలిపారు. ప్రభుత్వ స్థలాలు, రహదారులకు ఇరుప్రక్కల, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణ, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, కమ్యూనిటీ కేంద్రాలు, వైద్యశాలల, పాఠశాలలు, కళాశాలలో ఆవరణలో మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు, ప్రజలకు అడిగిన మొక్కలు అందించాలని, మొక్కలు నాటడమే కాకుండా రక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెబ్బెన అటవీ రేంజ్ అధికారి రవి, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాల వివరాలు



అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల నమోదు సంఖ్య 100 శాతం ఉండేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళే విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పేలా ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, అల్పాహారం, రుచికరమైన మధ్యాహ్న భోజనంతోపాటు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు పాండురంగ ఆత్మహత్యకు ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదు

**బిఆర్ఎస్ నాయకులు ఉనికి కోసమే ఆరోపణలు**

**రైతులు ఆత్మహత్యలు చేసు కోవద్దు**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షుడు కంచం లక్ష్మణ్**

**సిరికొండ, జూన్ 19, (ప్రజా జ్యోతి)**ఇటీవల సిరికొండ మండల కేంద్రంలో పొన్న గ్రామానికి చెందిన రైతు పాండురంగ్ ఆత్మహత్యకు ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని బి ఆర్ఎస్ నాయకులు తమ ఉనికిని చాటుకోవడం కోసం కాంగ్రెస్ పై బురదజల్లే వ్యాఖ్యలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సిరికొండ మండల అధ్యక్షుడు కంచం లక్ష్మణ్ ఆరోపించారు.ప్రజా ప్రభుత్వంలో రైతులు ఎ వరుకూడా ఆత్మ హత్యలు చే సు కోవద్దని, ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షాన ఉంటుందని కాంగ్రెస్ పార్టీ సిరి కొండ మండల అధ్యక్షుడు కంచం లక్ష్మణ్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు బొడ్డు దత్తాత్రిలు స్పష్టం చేశారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ఉన్న గ్రామానికి చెందిన రైతు పాండురంగ్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని బిఆర్ఎస్ నాయకులు చేసిన ఆరోపణలను వారు తీవ్రంగా ఖండించారు. ఇటీవల రైతు తన నిర్లక్ష్యం, వ్యక్తి గత కారణాలు వల్ల ఆత్మహ త్య చేసుకున్నాడు, కాని దానికి ప్రభుత్వానికి ఎంటువంటి సంబంధం లేదని అన్నారు. జొన్న కొనుగోలు కేంద్రంలో రైతు తన జొన్నలు కాటా,లాట్ నెంబర్ రసీదు రైతుకు ఇవ్వడం జరిగిందికానీ ఆయన జొన్న కొనుగోలు కేంద్రానికే రాలేదని, కేంద్రం అధికారులు ఆయనకు సమాచారం ఇచ్చినా రాలేక పోయాడని, అయినా తన జొన్నలు గోదాంకు పంపడానికి సిద్ధంగా ఉంచడం జరిగిందని తెలిపారు. పొన్న గ్రామానికి చెందిన పాండురంగ్ అనే రైతుకు ఏవో వ్యక్తి గత సమస్యలు ఉంటాయని, కానీ ఆయన జొన్నల కోసం ఆత్మహత్య చేసుకున్నాడూ అనేది అవాస్తవం అని అన్నారు. రైతు ఆత్మహత్య పై అధికారులు విచారణ కొనసా గిస్తున్నారని, మార్కెట్లో ఎంత జొన్న వచ్చినా రైతుల నుంచి ప్రతి గింజకూడా ఇంటికి పో కుండా వర్షానికి నానిపోయిన మార్కెట్ సెంటర్ వాళ్ళు కొనుగోలు చేసి గోదాములకు తరలించారని




అన్నారు. రైతు తన నిర్లక్ష్యం వల్ల చనిపోవడం చాలా బాధాకరం, దానికి తా మందరం కూడా విచారం వ్య క్తం చేస్తున్నామని అన్నారు. ఏ రైతు కూడా ఇలా ఆత్మ హత్య లకు పాల్పడ కూడదని విజ్ఞప్తి చేశారు. కొందరు స్వార్థ పరులు దానిని రాజకీయం చేస్తూ పబ్బం గడుపు కోవాలని చూ స్తున్నారని విమర్శించారు. రై తుల పక్షాన పని చేస్తున్న ప్ర జా ప్రభుత్వం పై నిందలు వే యకూడదని, దానిని రాజకీ యం చేయడం భారాస పార్టీ కి తగదని అన్నారు. వాస్త వాలు తెలుసుకొని మాట్లాడాలని బి ఆర్ ఎస్ పార్టీ నా యకుల కు హితువు చెప్పారు. అయినా ఆరైతుకు సంబంధించిన వారి కుటుంబానికి పార్టీ పరంగా, ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని, తమ వంతు కూడా కృషి చేయడం జరుగుతుందని, తమ కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీ ఎల్లప్పుడు రైతుల ప్రక్షాన, పేద ప్రజల పక్షాన ఉండే పార్టీ కాబట్టి సహాయ సహకారా న్ని తప్పకుండా అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. భారాస వాళ్ళకు ఒకటే చెబుతున్నాం నీతి మాలిన రాజకీయాలు చేయవద్దని కరాకండిగా చెబుతున్నా మని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంచం లక్ష్మణ్‌తో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ షేక్ ఇమామ్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు, సర్పంచ్ బొడ్డు దత్తాత్రి, మాజి జడ్పీటీసీ చంద్రకళ రఘురామ్, కన్నాపూర్ సర్పంచ్ బాలాదేవి చంద్ర కాంత్, ఉప సర్పం చ్ తోకల రాజు, రాయి సీడాం భీమ్రావు, చిక్రం పరమేశ్వర్, మైనారిటీ చైర్మన్ ఎండి రంజాన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జల భూమన్న, ఎల్లయ్య, రషీద్, తిరుపతి, చిన్న లక్ష్మన్న తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ ప్రాణాంతకం

**జిల్లాలో ప్లాస్టిక్పై అవగాహన కరువు నిషేధం అమలులో అధికారుల నిర్లక్ష్యం**

**విచ్చలవిడిగా సాగుతున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం**

**పొన్కల్ గ్రామంలో గత విడిసి తగు చర్యలు చేపట్టిన ప్రస్తుతం శూన్యం**







**మామడ జూన్ 19 ( ప్రజా జ్యోతి)** ప్రస్తుతం ప్లాస్టిక్ వినియోగం ప్రజల దైనందిన జీవితంలో విడదీయరాని భాగంగా మారిపోయింది. ఉదయం పాల ప్యాకెట్ల నుంచి రాత్రి ఆహార పదార్థాల ప్యాకింగ్ వరకు ప్రతి అవసరానికి ప్లాస్టిక్నే ఆధారపడుతున్నారు. అయితే సౌకర్యం పేరుతో పెరుగుతున్న ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికే కాకుండా మానవ ఆరోగ్యానికి కూడా తీవ్ర ముప్పుగా పరిణమిస్తోంది. ముఖ్యంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం జిల్లాలో రోజురోజుకు పెరుగుతుండగా, దీనిని అరికట్టాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు నేలలో కలిసి పోకుండా వందల సంవత్సరాల పాటు అలాగే ఉండిపోతాయి. ఫలితంగా భూసారం దెబ్బతినడంతో పాటు వ్యవసాయ భూముల ఉత్పాదకత కూడా తగ్గిపోతుంది. వర్షపు నీటితో కలిసి చెరువులు, వాగులు, నదుల్లోకి చేరే ప్లాస్టిక్ వ్యర్థాలు జలచరాల మనుగడకు ప్రమాదంగా మారుతున్నాయి. ప్లాస్టిక్ కాల్చడం వల్ల విడుదలయ్యే విషపూరిత వాయువులు వాతావరణ కాలుష్యానికి దారితీస్తున్నాయి. ఇవి శ్వాసకోశ వ్యాధులు, ఊపిరితిత్తుల సమస్యలు, గుండె సంబంధిత వ్యాధులు, క్యాన్సర్ వంటి ప్రమాదకర అనారోగ్యాలకు కారణమవుతున్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇటీవల సూక్ష్మ ప్లాస్టిక్ కణాలు తాగునీరు, ఆహారం ద్వారా మానవ శరీరంలోకి చేరుతున్నాయని పలు అధ్యయనాలు వెల్లడించాయి. ఇవి శరీరంలోని వివిధ అవయవాల పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

**జిల్లాలో పెరుగుతున్న ప్లాస్టిక్ వినియోగం:**

సిద్దిపేట జిల్లాలో ప్లాస్టిక్ నిషేధం అమలు కేవలం కాగితాలకే పరిమితమైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. దుకాణాలు, హోటళు కూరగాయల మార్కెట్లు, మాంసం దుకాణాలు, టీ స్టాళ్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు, కప్పులు, ప్లేట్లు యథేచ్ఛగా వినియోగిస్తున్నారు. నిషేధిత ప్లాస్టిక్ కవర్లు బహిరంగంగానే విక్రయిస్తున్నప్పటికీ సంబంధిత శాఖలు పెద్దగా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.ప్రభుత్వం పలుమార్లు ప్లాస్టిక్ నిషేధంపై ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ క్షేత్రస్థాయిలో వాటి అమలు కనిపించడం లేదు. అప్పుడప్పుడు తనిఖీలు నిర్వహించి జరిమానాలు విధిస్తున్నప్పటికీ అవి తూతూ మంత్రం గానే మిగిలిపోతున్నాయని ప్రజలు అంటున్నారు. ప్లాస్టిక్ తయారీ, నిల్వ, విక్రయం, వినియోగంపై కఠిన చర్యలు తీసుకోకపోవడంతో పరిస్థితి మళ్లీ యథాతథంగా మారుతోంది.

**అవగాహన కార్యక్రమాలు కరువు:**

ప్లాస్టిక్ వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు సరైన అవగాహన కల్పించడంలో కూడా అధికారులు విఫలమయ్యారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పట్టణాల్లోని ప్రధాన కూడళ్లలో, మార్కెట్ ప్రాంతాల్లో, విద్యాసంస్థల వద్ద ప్లాస్టిక్ నిషేధానికి సంబంధించిన హెచ్చరిక బోర్డులు, ప్రచార ఫలకాలు కనిపించడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో అయితే అవగాహన కార్యక్రమాలు దాదాపు లేకపోవడంతో ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని సహజంగా భావిస్తున్నారు. ప్రతి ఇంటిలో, ప్రతి దుకాణంలో ప్లాస్టిక్ వాడకం అధికంగా ఉండటంతో పర్యావరణానికి జరుగుతున్న నష్టంపై చాలామందికి పూర్తి అవగాహన లేదని సామాజిక కార్యకర్తలు పేర్కొంటున్నారు. పాఠశాలలు, కళాశాలలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తేనే ప్రజల్లో మార్పు వస్తుందని వారు సూచిస్తున్నారు.

**ప్లాస్టిక్ రహిత గ్రామంగా గత విడిసి ఆలోచన:**

మామడ మండలంలోని పొన్కల్ గ్రామంలో 2025-26 సంవత్సరానికి గాను విడిసి గా పని చేసిన నాయకులు వారి ఆద్వర్యంలో పొన్కల్ గ్రామాన్ని పూర్తి ప్లాస్టిక్ రహిత గ్రామంగా మారుద్దామని ఆలోచన ధోరణిలో గ్రామంలో పలు వినుత్న మార్పు కార్యక్రమాలకు శ్రీ కారం చుట్టారు , అది కొంత వరకు ఉపయోగంగా మారిన ప్రస్తుతం ప్లాస్టిక్ పైన ఇలాంటి చర్యలు గ్రామంలో తీసుకోకపోవడంతో మళ్లీ యధా రాజా తథా ప్రజా అన్నట్టుగా మారింది. ఆనాడు విడిసి సభ్యులు గ్రామాల్లోని ప్రజలకు గ్రామ విడిసి తరపున ప్లాస్టిక్ రహిత బ్యాగులను సైతం అందజేశారు. ప్లాస్టిక్ రహిత గ్రామంగా మారుద్దామని సంకల్పంతో ప్రారంభించిన పనికి , వారికి గల సంవత్సరపు కాల పరిమితి ముగియడంతో, మళ్లీ ప్లాస్టిక్ పై ఏలాంటి చర్యలు చేపట్టక పట్టకపోవడం మనం గమనించవచ్చు.

**ప్రత్యామ్నాయాల వినియోగమే పరిష్కారం:**

ప్లాస్టిక్కు బదులుగా గుడ్డ సంచులు, జనపనార సంచులు. వెదురు ఉత్పత్తులు, కాగితపు సంచులు, మట్టి పాత్రలు, తాటి ఆకులతో తయారైన వస్తువులను వినియోగించాలని పర్యావరణవేత్తలు సూచిస్తున్నారు. మార్కెట్లకు వెళ్లే సమయంలో ప్రజలు తమ వెంట గుడ్డ సంచులను తీసుకెళ్లడం అలవాటు చేసుకోవాలని, వ్యాపారులు కూడా ప్లాస్టిక్కు బదులుగా పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమం గతంలో విడిసి సభ్యులు చేపట్టి ప్లాస్టిక్ బదులుగా గుడ్డ సంచులు పంపిణీ చేశారు, ప్రస్తుతం రోజు రోజుకు మళ్ళీ గ్రామంలో మార్కెట్ లో , వ్యాపారులు గత విడిసి పదవి కాలం ముగిసింది ఇంకా ప్లాస్టిక్ పైన ఆంక్షలు తొలగిపోయినట్టే అని భావనతో విచ్చలవిడిగా ప్లాస్టిక్ వాడుతున్నారు.

**కఠిన చర్యలు తీసుకోవాలన్న డిమాండ్:**

జిల్లాలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలంటే ము న్సిపల్,మరియు గ్రామాల్లో కాలుష్య నియంత్రణ శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పర్యావరణ ప్రేమికులు పేర్కొంటున్నారు. నిషేధిత ప్లాస్టిక్ విక్రయాలపై ప్రత్యేక డ్రైవ్లు నిర్వహించడం, అవగాహన కార్యక్రమాలను విస్తృతం చేయడం, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా మాత్రమే ప్లాస్టిక్ రహిత సమాజం సాధ్యమవుతుందని అభిప్రాయపడుతున్నారు.

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు సింగరేణి అధికారుల జన్మదిన శుభాకాంక్షలు



**మంచిర్యాల, 18, జూన్ (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన మరియు విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన సందర్భంగా సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డా. జ్యోతి బుద్ధ ప్రకాష్, ఐఏఎస్, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) అండ్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న, ఐఆర్టీఎస్, జీఎం (కోఆర్డినేషన్) టి. శ్రీనివాస్తో పాటు ఇతర అధికారులు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంపూర్ణ ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షుతో ఉండాలని, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధిస్తూ రాష్ట్ర అభివృద్ధికి విశేష కృషి చేయాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ఆయన సేవలు మరింత విస్తరించాలని అధికారులు తమ శుభాకాంక్షల సందేశంలో తెలిపారు.

## బాసరలో బాలాలయం ఏర్పాటు పై స్థల పరిశీలన

**దేవాదాయ శాఖ స్థపతి, రూపకల్పన నిపుణుల బృందం సందర్శన**



**బాసర, జూన్ 18 (ప్రజా జ్యోతి)**బాసర ఆలయ అభివృద్ధి పనులను వచ్చే నెలలో ప్రారంభించేందుకు దేవాదాయ శాఖ సన్నాహాలు వేగవంతం చేసింది. ఇందులో భాగంగా గురువారం రాష్ట్ర దేవాదాయ శాఖకు చెందిన స్థపతి మోతీలాల్, రూపకల్పన నిపుణురాలు మాధవి బృందం ఆలయాన్ని సందర్శించి వివిధ ప్రాంతాలను పరిశీలించింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి అంజనీదేవి, ఆలయ స్థానాచార్యుడు ప్రవీణ్ పాటక్, ప్రధాన అర్చకులు సంజీవ్ పూజారితో కలిసి వారు ఆలయంలోని రూ.150 అక్షరాభ్యాస మండపాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా బాలాలయం ఏర్పాటు, రూ.1,000 ప్రత్యేక అక్షరాభ్యాస మండపం, రూ.150 అక్షరాభ్యాస మండపం, భక్తుల క్యూలైన్ ఏర్పాట్లపై సమగ్రంగా పరిశీలించి ఆలయ అధికారులు, ఇంజినీరింగ్ శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకుడు సంజీవరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రైతు పాండురంగ్ ఆత్మహత్య

## పాండురంగ్ కుటుంబానికి బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుంది

## బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**సిరికొండ, జూన్ 18, (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలంలోని పొన్న గ్రామానికి చెందిన ఎన్ పాండురంగ్ అనే రైతు కాంగ్రె స్ ప్రభుత్వ నిర్లక్ష్యం, దళారులతో దోపిడీ అధికారులు నిర్లక్ష్యం వల్ల మార్కెట్లోనే పురుగుల మందు తాగి ఆత్మ హ త్య చేసుకున్నాడని, పాండు రంగ్ ది ఆత్మహత్య కాదు ప్రభుత్వ హత్య అనే, ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందు చూ పు లేక, రైతు మీద ప్రేమ లేక అధికారుల నిర్లక్ష్యం వల్ల దళా రులతో దోపిడీతో రైతు పాం డురంగ్ విసిగిపోయి ఆత్మహత్యకి దారితీసింది ఇది అని అన్నారు. గత నేల 27 వ తేదీ న పాండురంగ్ రైతు సిరికొండ మండల కేంద్రంలోని జొన్నల కొనుగోలు కేంద్రానికి తన జొ న్న పంట తీసుకొని రాగా 17 రోజుల నుండి పడిగాపులు కా సి చివరి అదే పంట పైన ప్రా ణాలు వదిలిన రైతు ఈ నేల 7వ తేదీ నాడు పంట తూకం జరిగిన కూడా అధికారుల ని ర్లక్ష్యం వల్ల ఈ రోజు వరకు కూడా అయన పంట లోడింగ్ కాకపోవడం, పంట లోడింగ్ కీ కింటల్ కీ 50 రూపాయలు వ సూలు చేస్తున్నా కూడా



అధికారులు పట్టించుకోకుండా లంచగొండి వ్యవస్థ కీ ప్రేరేపిస్తూ దళారులతో కుమ్మక్కు అయి రైతు మరణానికి కారణమైన ఏ ఒక్కరికి కూడ వదలం అని అన్నారు. ఈ విషయం పై కె టి ఆర్ స్పందించి ఎమ్మెల్యే ద్వారా రైతు వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సూర్య కాంత్ పటేల్, మండల నాయకులు పెంటన్న, సూర్యకాంత్, రోహిదాస్, ముండే పాండు రంగ్ తదితరులు ఉన్నారు.

# జిల్లావ్యాప్తంగా నాకాబంది

## నేరాల నియంత్రణకు వాహన తనిఖీలు మహారాష్ట్ర సరిహద్దులు, పట్టణాల్లో ప్రత్యేక నిఘా

## డ్రంక్ అండ్ డ్రైవ్, నంబర్ ప్లేట్ లేని వాహనాలపై చర్యలు అనుమానాస్పద వ్యక్తుల వేలి ముద్రల తనిఖీలు

## 20 పోలీస్ స్టేషన్ల పరిధిలో నాకాబంది ప్రత్యేకంగా 25 చెక్ పోస్టుల ఏర్పాటు

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 18, (ప్రజా జ్యోతి)** జిల్లాలో చట్ట వ్యతిరేక కార్య కలాపాలు, అక్రమ రవాణాలను అరికట్టేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా నాకా బంది నిర్వహించారు. మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాలు, ప్రధాన రహదారులు, పట్టణాల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి వాహ నాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ, నంబర్ ప్లేట్ లేకుండా, సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకు న్నారు.జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా నాకాబంది నిర్వహించారు. నేరాల నియం త్రణకు ప్రతి ఒక్క సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని,



అనుమానాస్పద వాహ నాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించా రు. ఈ కార్యక్ర మంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్ 18 ,( ప్రజాజ్యోతి ).**ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గురువారం రాత్రి, పట్టణంలోని రామ్ నగర్ బాలికల ఆశ్రమం వసతిగృహాన్ని ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, పాఠశాలలో మొత్తం విద్యార్థులు, నేటి వరకు హాజరైన విద్యార్థులు, వారికి కల్పిస్తున్న వసతులు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు విద్యార్థులకు మెనూ ప్రకారం అన్ని పూటలా నాణ్యమైన భోజనం అందించాలన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ, పలు సబ్జెక్టుల్లో ప్రశ్నలను అడిగి వారి



సామర్థ్యాలను పరీక్షించారు. ప్రతి ఒక్కరు కష్టపడి చదవాలన్నారు. సబ్జెక్టుల్లో ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు.

## విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన

-- చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్



**బోథ్, జూన్ 18 ( ప్రజాజ్యోతి):**యువత డ్రగ్స్ (మత్తు పదార్థాల) మహమ్మారికి దూరంగా ఉండి, చదువుపై శ్రద్ధ పెట్టి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ పిలుపునిచ్చారు. జిల్లా బాలల పరిరక్షణ సంస్థ ఆధ్వర్యంలో బోథ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు వాగ్దేవి జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు "డ్రగ్స్ అబ్యూస్" (మత్తు పదార్థాల దుర్వినియోగం)పై గురువారం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన సదస్సులో చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ మాట్లాడుతూ.. తాత్కాలిక ఆనందం కోసం మత్తు వ్యసనాలకు బానిసలై బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దని విద్యార్థులను హెచ్చరించారు. కష్టపడి చదివి, తల్లిదండ్రులకు, దేశానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న మాసం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మాసం అనిల్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, క్రమశిక్షణతో చదువుకుని జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షించారు.

## స్వర్ణకారులకు..ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

తహసీల్దార్ కు వినతి



**గుడిహత్నూర్ జూన్ 18, (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర స్వర్ణ కార సంఘం ఆదేశాల మేరకు గురువారం గుడిహత్నూర్ మండల స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కవిత రెడ్డికి స్వర్ణకారులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్య క్షుడు మదన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధ నలో విశ్వ బ్రాహ్మణ స్వర్ణ కారుల పాత్ర వెలకట్టలేనిది పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావం తరువాత మా స్వర్ణ కారుల బతుకులు బాగుపడుతాయని ఆశ పడ్డామని, నేడు స్వర్ణకారుల పరిస్థితి నానాటికి దిగజారిపోతున్నదనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్పోరేట్ సంస్థలు పెద్ద ఎత్తున పెట్టుబడులతో జువెల్లరి షాపులు నెలకొల్పుతూ, మోసపూరిత ఆర్భాటపు ప్రకటనలు చేస్తూ స్థానిక స్వర్ణకారులను దెబ్బతీస్తున్నారనీ మండి పడ్డారు. స్వర్ణకారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. స్వర్ణకారులకు కార్పోరేషన్ ఏర్పాటు చేసి పాలక మండలి నియమించాలన్నారు. జి.వో.272ను సవ రణ చేసి పటిష్టంగా అమలు పరిచి స్వర్ణకారులను దొంగ బంగారం రికవరీల నుండి కాపాడాలన్నారు. 50 ఏళ్ల దాటిన స్వర్ణకార వృత్తి దారులకు గీత, నేత కార్మికులకు ఇచ్చే విధంగా రూ. 5,000 ఫించన్ మంజూరు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో స్వర్ణకారుల సంఘం ఉపాధ్యక్షుడు సంతోష్, కార్యదర్శి అవినాష్, సభ్యు లు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐ వినియోగించి తుపాకీతో సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన రౌడీ షీటర్ అరెస్ట్

**ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు, విచారణ మారణాయుధాలతో ప్రదర్శనలు చేస్తే కఠిన చర్యలు తప్పవు**

**ప్రజలకు భయభ్రాంతులను గురి చేసేలా ఎలాంటి చర్యలైనా చట్టం దృష్టిలో శిక్షార్హమే**

**ఆదిలాబాద్ రూరల్ సీఐరహీం పాషా**



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 18, (ప్రజా జ్యోతి)** సోషల్ మీడియాలో ఏఐ సాం కేతికతను ఉపయోగించి తు పాకీ పట్టుకొని ఉన్నట్లుగా ఫో టో రూపొందించి ప్రజలను భ యభ్రాంతులకు గురి చేసే వి ధంగా పోస్టు చేసిన రౌడీ షీట ర్ గైక్వాంబ్లే దలిత్, చిచ్ధరి (ఖానాపూర్) పై ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు న మోదు చేసి అరెస్ట్ చేసినట్లు రూరల్ సీఐ రహీం పాషా తెలిపారు. వివరాల లోకి వెళితే, నిందితుడు సోషల్ మీడియా వేదికలలో తుపాకీతో ఉన్నట్లుగా ఏఐ ద్వారా రూపొందించిన చిత్రాన్ని పోస్టు చేసి, ప్రజల్లో భయాందోళనలు కలిగించే ప్రయత్నం చేసినట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు నిం దితుడిని అదుపులోకి తీసుకుని చట్టపరమైన చర్యలు ప్రారంభించారు. సోషల్ మీ డియాలో తుపాకులు, కత్తులు లేదా ఇతర మారణాయు ధాలతో ఫోటోలు, వీడియోలు పోస్టు చేయడం ద్వారా ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం, యువతను తప్పు దోవ పట్టించడం చట్టరీత్యా నేరమని సీఐ హెచ్చరించారు. రౌడీయిజాన్ని ప్రోత్సహించే విధంగా పోస్టులు, రీల్స్, వీడి యోలు రూపొందించి ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా పుట్టినరోజులు, వేడుకలు లేదా ఇతర కార్యక్ర మాల పేరుతో కత్తులు, ఆయుధాలతో ప్రదర్శనలు నిర్వ హించడం, వాటిని సోషల్ మీడియాలో ప్రచారం చేయడం, పబ్లిక్ ప్రదేశాలలో శాంతి భద్ర తలకు విఘాతం కలిగించే చ ర్యలకు పాల్పడిన వారిపై చ ట్టప్రకారం కేసులు నమోదు చే యబడతాయని హెచ్చరించా రు. ప్రజలు సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా విని యోగించాలని చట్టవ్యతిరేక పోస్టులపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియ జేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ రూరల్ ఎస్సై విష్ణువర్ధన్, సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

# గంజాయి రహిత జిల్లా నిర్మాణానికి సిబ్బంది ప్రతి ఒక్కరు కృషి చేయాలి





**టీజీఎస్పీ సిబ్బందికి ప్రత్యేక వంటగది ప్రారంభం**

**మండలంలో నేరాల నియంత్రణకు పటిష్టమైన గస్తీ నిర్వహించాలి**

**అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలి**

**సిసిటిఎన్ఎస్ లో రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలి**

**సాయంత్రం సమయాలలో ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించాలి**

**ఉట్నూర్ పోలీస్ స్టేషన్ పరిశీలన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 18, (ప్రజా జ్యోతి)** రాత్రి సమయాలలో ప్రత్యేక గస్తి నిర్వహిస్తూ నేరాలని యంత్రణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, అదేవిధంగా గంజాయి రహిత జిల్లా నిర్మాణానికి సిబ్బంది పాటుపడుతూ మాదకద్రవ్యాల నిర్మూలనకు విధుల నిర్వహణ చేపట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. గురువారం సాయంత్రం ఉట్నూర్ పో లీస్ స్టేషన్ లో టీజీఎస్పీ సి బ్బందికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వంటగదిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఉట్నూర్ ఏఎస్పి రుత్విక్ సాయి కొట్టే ఐపీఎస్ తో కలిసి ప్రారంభిం చారు. టీజీఎస్పీ సిబ్బందికి రాత్రి సమయాలలో బీట్ వ్య వస్థను సక్రమంగా నిర్వహిస్తూ నేరాల నియంత్రణ కృషి చే యాలని సూచించారు. సాయంత్రం సమయాలలో ప్ర త్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వ హిస్తూ ప్రమాదాల నివారణలో తమ వంతు పాత్ర పోషిం చాలని సూచించారు. ఉట్నూర్ మండల వ్యాప్తంగా ప్రతి ఒక్క గ్రామం నందు సిసిటివి కె మెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రజలను ప్రోత్సహి స్తూ సీసీటీవీ కెమెరాల ఆవ శ్యకతపై అవగాహన కల్పిం చాలని తెలియజేశారు. గురువారం ఉట్నూర్ పోలీస్ స్టేష న్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ సిబ్బందిని ఉద్దేశించి పలు సూచనలు చేశారు. ప్రతి గ్రామంలో గంజాయి వల్ల జరిగే అనర్థాలపై అవగాహన కల్పి స్తూ యువతను చైతన్యపర చాలని తెలిపారు. సిబ్బంది విధుల పట్ల అంకితభావం, సమయపాలన పాటించాలని సూచించారు. సక్రమంగా విధుల నిర్వర్తన చేపట్టి నేరాల నియంత్రణలో కృషి చేసిన సి బ్బందికి ప్రశంస పత్రాలు నగదు రివార్డులను అందజేసి అ భినందించడం జరుగుతుంద ని తెలిపారు. మండలంలో ఆ ర్థిక నేరాలు, దొంగతనాలు జ రగకుండా పటిష్టమైన గస్తీ నిర్వహించాలని తెలిపారు. ఉట్నూర్ పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల పురోగతినిక్షు ణ్ణంగా పరిశీలించారు. ప్రతి కేసును శిక్షలు పడే విధంగా దర్యాప్తు కొనసాగించాలని తెలి పారు. తప్పు చేసిన ప్రతి ఒక్క నేరస్తునికి శిక్ష కచ్చితంగా పడే విధంగా పరిశోధన జరగాలని సూచించారు. సిసిటిఎన్ఎస్ రికార్డుల నవీకరణ ఎప్పటిక ప్పుడు జరగాలని సూచించారు. సైబర్ క్రైమ్ నేరాలలో బాధితుల డబ్బులను ఫ్రీజ్ చేసే విధంగా చేయాలని ఆర్థిక నే రాలలో గంటలోపు ఫిర్యాదు చేయాలని అవగాహన కల్పించాలని తెలిపారు. మండలంలో ఎలాం టి గాబ్లింగ్, పేకాట జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే, ఉ ట్నూరు సిఐ ఎం ప్రసాద్, ఎ స్సై జి విజయ్ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## ఆధార్ కార్డులో అక్రమంగా వ యస్సు మార్పులు చేసిన సీఎ స్సీ సెంటర్ నిర్వాహకుడి పై చ ర్యలు

**మావల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు, అరెస్టు, రిమాండ్**

**ప్రజలను మోసం చేస్తూ ఆధార్ వివరాల్లో మార్పులు**

**మైనర్ బాలిక వయస్సు మార్చి వివాహానికి ప్రయత్నం**

**ఆధార్ కార్డు మార్చేందుకు ఉపయోగించిన కంప్యూటర్ స్వాధీనం**

**మావల ఎస్హెచ్వో బి.డి. ప్రేమ్ కుమార్**



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 18, (ప్రజా జ్యోతి)** ఆధార్ కా ర్డుల్లో అక్రమంగా జనన తేదీ లు, వయస్సు వివరాలు మార్చి ప్రజలను మోసం చేసిన సీఎస్సీ (కామన్ సర్వీస్ సెంటర్) నిర్వాహకు డిపై కేసు నమోదు చేసినట్లు మావల ఎస్హెచ్వో బి.డి. ప్రేమ్ కుమార్ తెలిపారు. ఫిర్యా దు ప్రకారం, ఆదిలాబాద్ ప ట్టణంలోని కేఆర్కే కాలనీకి చెందిన ఓ మహిళ తన 16 సంవత్సరాల కుమార్తెకు వివాహ సంబంధాలు వస్తుండటంతో, ఆమె వయస్సును ఆధార్ కార్డులో 22 సంవత్స రా లుగా చూపించాలని కోరుతూ బాలాజీనగర్లో జిరాక్స్, సీ ఎస్సీ సెంటర్ నిర్వహిస్తున్న వ్యక్తిని సంప్రదించింది. ఈ క్రమంలో రూ.2,000 తీసుకొ ని ఆధార్ వివరాల్లో జనన సం వత్సరాన్ని మార్చి నకిలీ వివ రాలతో ఆధార్ కార్డు సిద్ధం చే సినట్లు మావల ఇన్స్పెక్టర్ బి డి ప్రేమ్ కుమార్ తెలిపారు. మరో వ్యక్తి కుమార్తె ఆధార్ కార్డులో కూడా అక్రమంగా వయస్సు మార్పు చేసి రూ.2,0 00 వసూలు చేసినట్లు ఫిర్యాదు వచ్చినట్లు తెలిపారు. ఆధార్ రికార్డుల్లో అక్రమ మార్పులు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నాడని ఫిర్యాదు అందడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తె లిపారు.

**నిందితుడి వివరాలు**

బట్టు వెంకటేష్, బట్టు నర్సింహులు, వయస్సు 35 సంవత్సరాలు, వృత్తి: జిరాక్స్ సీఎస్సీ సెంటర్ నిర్వహణ, బాలాజీనగర్, ఆదిలాబాద్ ప్రభుత్వ గుర్తింపు పత్రాలలో తప్పుడు వివరాలు నమోదు చేయడం, ఆధార్ వివరాల్లో అక్రమ మార్పులు చేయడం తీవ్రమైన నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చ ట్ట పరంగా కఠిన చర్యలు తీ సుకుంటామని ఎస్హెచ్వో బి.డి. ప్రేమ్ కుమార్ హెచ్చ రించారు.

## పెంబి హై స్కూల్ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేసిన సర్పంచ్ మల్లేపల్లి సత్యనారాయణ స్వామి




**ఖానాపూర్ (పెంబి )జూన్ 18 (ప్రజా జ్యోతి)** ఖానాపూర్ నియోజకవర్గంలోని పెంబి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ సెకండరీ హైస్కూల్లో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ సర్పంచ్ మల్లేపల్లి సత్యనారాయణ స్వామి పంపిణీ చేశారు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్పి విద్యార్థులు తీర్చిదిద్దాలని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సిబ్బందికి తెలియజేశారు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలకు పోటీగా అన్ని సౌకర్యాలతో పాటు పుస్తకాలు భోజన వసతి ఉచితంగాకల్పిస్తు నాణ్యమైన విద్య బోధన అర్హత గల ఉపాధ్యాయులతో బోధిస్తున్న సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని సర్పంచ్ స్వామి ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి

## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్ 18 ,( ప్రజాజ్యోతి )** వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రజలంతా బాధ్యతగా మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గురువారం వనమహోత్సవం కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా మామడ మండలం లింగాపూర్ తండాలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పలువురు అధికారులు, విద్యార్థులతో కలిసి సామూహికంగా మొక్కలు నాటారు. కలెక్టర్ మాట్లాడుతూ వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రజలంతా విరివిగా మొక్కలు నాటాలన్నారు. మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యతను కాపాడే ఈ మహా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మొక్కలను నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యత కూడా తీసుకోవాలని వివరించారు. అంతకు ముందు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్రంగూడా ఈకో పార్కును ప్రారంభం చేసి వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన కార్యక్రమాన్ని, మామడ మండల కేంద్రంలోని రైతు వేదికలో కలెక్టర్ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, డిఆర్డిఓ విజయలక్ష్మి, తహసిల్దార్ శ్రీనివాస్, రైతులు, విద్యార్థులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ధాబాలలో అసాంఘిక కార్య కలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవ న్ రెడ్డి ప్రతి ధాబాలో సీసీటీవీ కెమెరా లు ఏర్పాటు చేసుకోవాలి

ధాబాలలో మద్యం గంజాయి, సేవించడం అమ్మడం నిషేధం ఉల్లంఘించిన ఓనర్లపై, నిర్వా హకులపై కేసులు తప్పవు

మద్యం సేవించి వాహనాలు నడపడం, జాతీయ రహదారులపై పార్కింగ్ వల్లే ప్రమా దాలు సంభవిస్తాయి

నిబంధనలో ఉల్లంఘించిన ధాబా యజమానులను బైండ వర్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు

ధాబా ఓనర్లు, నిర్వాహకుల తో సమావేశం




**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 18 (ప్రజా జ్యోతి)** జిల్లా వ్యాప్తంగా జాతీయ ర హదారిపై, అంతర్రాష్ట్ర రహ దారిపై ఉన్న ధాబాల నిర్వాహ కులు, ఓనర్లతో జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదే శాల మేరకు స్థానిక జిల్లా కేం ద్రంలోని డి.ఎస్.పి కార్యాల యంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లా డుతూ జిల్లా వ్యాప్తంగా గల దాబాలలో ఎలాంటి అసాం ఘిక కార్యకలాపాలు నిర్వ హించకూడదని కఠినంగా తెలియజేశారు. అనగా ము ఖ్యంగా ధాబాలలో మద్యం సేవించడం, మద్యం అమ్మకం, గంజాయి, మాదకద్రవ్యాలు లాంటి అసాంఘిక కార్యకలా పాలు నిర్వహించిన వారిపై కే సులు నమోదు చేయడం జ రుగుతుందని హెచ్చరించారు. దాబాలలో మద్యం సేవించడం వల్ల, జాతీయ రహదారు లపై పార్కింగ్ చేయడం వల్ల వాహన ప్రమాదాలు సంభవించి ప్రాణనష్టం పెరుగుతుందని ప్రమాదాల నివారణకు ఇలాంటి చర్యలు చేపడుతున్నట్లు తెలియజేశారు. ప్రమాదాలు జరిగిన ఎడల దాబా యజ మానులు బాధ్యత వహించాల్సి వస్తుందని తెలిపారు. ము ఖ్యంగా ప్రతి ఒక్క దాబాలను కూడిన మంచి కెమెరాలను ఏ ర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కెమెరాలలో ధాబాలలో వస్తున్న వారు, వెళ్తున్నవారు ధాబా పరిసర ప్రాంతాలు హైవే లాంటి ప్రదేశాలు పూర్తిగా నిక్షిప్తమయ్యే విధంగా చూసుకోవాలన్నారు. ధాబాకు వచ్చే ప్రతి వాహనం దాబా యొక్క పార్కింగ్ స్థలాలలో మాత్రమే నిలిపి ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్డుపై దాబాలకు వచ్చే వాహనాలు పార్కింగ్ చేయరాదని తెలి యజేశారు. ధాబాలలో ఎలాం టి అసాంఘిక కార్యకలాపాలకు నేరస్తులు పాల్పడే విష యాలను మాట్లాడిన, ఆయుధాలు కనిపించిన, గంజాయి మాదకద్రవ్యాలు వంటి వాటి సమాచారం ఉన్న పోలీసులకు సమాచారం అందించాలని వారి యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు. అనుమాన స్పద వ్యక్తులకు ఎలాంటి ఆ శ్రయం కల్పించవద్దని, అలాంటి వ్యక్తుల సమాచారం వెంట నే పోలీస్ యంత్రాంగానికి తెలియజేయాలని తెలిపారు. పదేపదే నిబంధనలు ఉల్లం ఘించి చట్ట వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేస్తూ బైండ వర్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐలు బి సునీల్ కుమార్, బి డి ప్రేమ్ కుమార్, రహీం పా షా, కె నాగరాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డబ్బుల కోసం బెదిరించి వ సూళ్లకు పాల్పడిన విలేకరిపై కేసు నమోదు

రైతులకు అండగా జిల్లా పోలీ సులు

రూ.40 వేల వసూలు చేసిన ట్లు ఫిర్యాదు

ఎస్హెచ్ఓ గుడిహత్నూర్ ఎల్. శ్రీకాంత్




**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 18, (ప్రజా జ్యోతి)** గుడిహ త్నూర్ మండలంలోని కొల్హారి గ్రామానికి చెందిన ఒక బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు డబ్బుల కోసం బెదిరిం చి వసూళ్లకు పాల్పడిన విలే ఖరి పై కేసు నమోదు చేసినట్లు గుడిహత్నూర్ ఎస్హెచ్ఓ ఎల్. శ్రీకాంత్ తెలిపారు. ఫిర్యాదు ప్రకారం, బాధితుడు అతని పరిచయస్తుల వద్ద అమాయక రైతుల వద్ద తక్కువ ధరకు కొను గోలు చేసి, ఇతర రాష్ట్రాల నుండి ఇక్కడికి జొన్నలను తీసుకు వచ్చి ప్రభు త్వానికి ఎక్కువ ధరకు అమ్ముతూ, జొన్నల వ్యాపారం నిర్వహిస్తుండగా, గత మే15 న గుడిహత్నూర్ క్రాస్ రోడ్ మార్కెట్ వద్దకు వచ్చిన కొందరు వ్యక్తులు బాధితునికి అనుమ తులు లేవని, ఈ విషయాన్ని పత్రికల్లో ప్రచురిస్తామని బెదిరించి నట్లు పేర్కొన్నారు. అనంతరం వార్తలు ప్రచు రించకుండా ఉండేందుకు ఒక్కొక్కరి నుంచి రూ.8,000 చొ ప్పున మొత్తం రూ.40,000 వసూలు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

**నిందితుడు :**

ఎ1) చట్ల దశరథ్ రెడ్డి, వా/శీ గంగారెడ్డి, వయస్సు 62 సం వత్సరాలు, కులం బి సి ము న్నూరుకాపు, వృత్తి: విలేకరి, రాజీవ్ నగర్ కాలనీ, గుడి హత్నూర్ గ్రామం మండలం.ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి నట్లు ఎస్హెచ్ఓ ఎల్. శ్రీకాంత్ తెలిపారు. ప్రజలను బెదిరించి డబ్బులు వసూలు చేయడం చట్టరీత్యా నేరమని, ఇటువంటి ఘటనలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# చింతలమనేపల్లి మండల కేంద్రం లో గల భవిత సెంటర్‌లో ఘనంగా 'ఇన్‌క్లూసివ్ ఎద్యుకేషన్ డే' వేడుకలు



భవిత సెంటర్ ఆధ్వర్యంలో సంధ్యారాణి గారి ఆధ్వర్యం లో 'ఇన్‌క్లూసివ్ ఎద్యుకేషన్ డే' వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా వీఙూ పసాల జయరాజు గారు, పాఠశాల హెడ్మాస్టర్ కవిత గారు, ఉపాధ్యాయు డు మురళి సార్ హాజరై పిల్లలను అభినందించారు. "అందరి పిల్లలూ నేర్చుకోగలరు అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దివ్యాంగ పిల్లలు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు బ్లాక్‌బోర్డుపై విద్యార్థులు అనే సందేశాలను చాక్‌పీస్‌తో అందంగా చిత్రీకరించారు. దివ్యాంగ పిల్లలతో కలిసి మిగతా పిల్లలు చేయి చేయి కలుపుకుని నిలబడిన బొమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా జయరాజు గారు మాట్లాడుతూ, ప్రతి బిడ్డ ప్రత్యేకమైనవాడని, వారికి అనుగుణంగా బోధనా విధానాలు మార్చాలని ఉపాధ్యాయులకు సూచించారు సంధ్యారాణి మాట్లాడుతూ, సమ్మిళిత విద్య ద్వారానే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమం చివరలో పాల్గొన్న తల్లిదండ్రులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

## కరెంట్ తో చేపల వేట - వ్యక్తి మృతి కేసులో నలుగురు రిమాండ్

**అక్రమ విద్యుత్ వినియోగమే ప్రమాదానికి కారణం**

**ప్రాణాంతక చర్యలకు పాల్పడి తే కఠిన చర్యలు తప్పవు**

**కరెంటు తో చేపల వేట చేస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవు**

**ఆదిలాబాద్ రూరల్ సీఐ రహీం పాషా**

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 18, (ప్రజా జ్యోతి)** కరెంటుతో చేపల వేట చేసి ఒక వ్యక్తి మృతికి కారకులైన నలుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఆదిలాబాద్ రూరల్ సీఐ రహీం పాషా తెలిపారు.తలమడుగు మండలం కొత్తూర్ గ్రామానికి చెందిన కాటిపెల్లి కపిల్ రెడ్డి (30) మృతి చెందిన కేసులో నలుగురు నిందితులను అరె స్టు చేసి రిమాండ్ కు తరలిం చినట్లు ఆదిలాబాద్ రూరల్ సీఐ రహీం పాషా తెలిపారు. గత16 న కపిల్ రెడ్డి తన గ్రామానికి చెందిన మరి కొందరి తో కలిసి సమీప వాగులో చేపల వేటకు వెళ్లాడు.ఎక్కువ చేపలు పట్టేందుకు ఎల్.టి విద్యుత్ లైన్ నుండి సర్వీస్ వైర్ల ద్వారా అక్రమంగా విద్యుత్ క నెక్షన్ తీసుకుని చేపల వేట చే పట్టారు. ఈ క్రమంలో కపిల్ రెడ్డి విద్యుత్ తీగ తగలడంతో తీవ్ర విద్యుత్ షాక్‌కు గురై చికిత్స పొందుతూ రిమ్స్ ఆస్పత్రి లో మృతి చెందాడు.మృతుడి భార్య కాటిపెల్లి మానస ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా, విద్యుత్ ప్రవాహాన్ని వినియోగించి చేపల వేట నిర్వహించడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు తేలింది.

**మృతికి కారణమైన నిందితుల వివరాలు**

ఎ1) ఠాకూర్ షైలేందర్ సింగ్ (33)

ఎ2) కారె రామయ్య (59)

ఎ3) కల్వల ప్రమోద్ (38)

ఎ4) కారె గంగయ్య (30)

అందరూ కొత్తూర్ గ్రామం, తలమడుగు మండలానికి చెందిన వారు.ఈనిందితులను న్యాయస్థానం ఎదుట హాజరు పరచగా కోర్టు ఆదేశాల మేర కు రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. విద్యుత్ ప్రవాహాన్ని వినియోగించి చేపల వేట చే యడం చట్టవిరుద్ధమని, ఇటు వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు.

## కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన సిర్పూర్(టి) ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ రావు



**జూన్ 18,సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియో జకవర్గంలోని సిర్పూర్ (టి) అదేవిధంగా అదే విధంగా కౌటాల మండల ల్లో కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన సిర్పూర్ (టి) శాసనసభ్యులు డాక్టర్ పాల్వా యి హరీష్ బాబు, సిర్పూర్ (టి) 001 నియోజకవర్గంలోని సిర్పూర్(టి) అదేవిధంగా కౌటాల మండలాల్లోని రైతు వేదికల వద్ద ఈ రోజు అధికారులతో కలిసి షాదీ ముబారక్,కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. సిర్పూర్ (టి) మండలంలో చెందిన 72 మందికి అదేవిధంగా కౌటాల మండలంలో 68 మందికి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన సిర్పూర్ (టి) ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ రావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కల్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను ఆడపిల్లల పెళ్లి కోసం మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ పథకాన్ని ప్రజలందరు సద్వి నియోగం చేసుకోవాలని సిర్పూర్ (టి) శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమం లో తహసిల్దార్ ప్రమోద్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్ధల దేవయ్య, డీసీఎంఎస్ చైర్మన్ కొమురం మంతయ్య, ఎంపీడీవో సత్యనారా యణ, ఆర్ఐ ప్రవీణ్, సీనియర్ అసిస్టెంట్ వేణు, సర్పంచులు నక్క శంకర్, వొడ్డేటి నాగమణి,రేచర్ల రజినీ మహేష్, ఛత్రు నాయక్,యోగి దాస్, రాందాస్,తాను భాయ్, ఉప సర్పంచ్లు దుర్గం ప్రశాంత్, శేఖర్, మోహన్, వార్డు సభ్యులు బనర్కర్ సాయి, గణేష్, మచ్చ గణేష్, నాయకులు కుంచాల విజయ్, దుర్గం మోతిరం, వాణి పటేల్, మధుకర్, తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు సంవృద్ధిగా కురవాలని వన దేవతకు ఆదివాసుల పూజలు

**నార్నూర్ :** ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం రాంపూర్‌లో ఆదివాసులు అకాడి పండుగను గురువారం ఘనంగా జరుపుకున్నారు. గ్రామ సమీపంలోని శివారులో వన దేవతకు సాంప్రదాయ పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పశువులకు కొత్తగా చిగురించిన మేతను తినిపించారు. వర్షాలు సమృద్ధిగా కురువాలని , పంట దిగుబడి రావాలని, మూగజీవాలకు, పశు కాపర్లకు విష జంతువుల నుంచి ఎలాంటి హాని కలుగకుండా రక్షణ కల్పించాలని వన దేవతకు వేడుకున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ హెచ్ కె జంగు పటేల్, దేవారి రూప్ దేవ్, జగ్గేరావు, సీతారాం, దేవ్ రావు, పాండు, దాది రావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యా ప్రమాణాలు పెంపొందించుకోవాలి.. డీఈవో ప్రశాంత్ రెడ్డి

**చిగురుమామిడి :** విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంపొందించుకోవాలని జిల్లా విద్యాధికారి (డీఈవో) ప్రశాంత్ రెడ్డి అన్నారు. చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం వంట గదులను, పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం, పాఠ్యపుస్తకాలు, నోట్స్ పంపిణీ, ల్యాబ్, మొదలు రికార్డులను పరిశీలించారు. అనంతరం పదవ తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు విద్యపై ప్రత్యేక దృష్టి సారించి విద్యా ప్రమాణాలు పెంపొందించుకోవాలన్నారు. సెల్ఫోన్, సినిమాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యార్థులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జయప్రద, ఉపాధ్యాయులు మంజుల, శ్రీదేవి, సరిత, భాషబత్తిని ఓదెలు కుమార్, తిరుపతి, వేణు, సూర్య ప్రకాష్, పవన్ కుమార్, చారి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 25వ తేదీన జరిగే కేటీఆర్ నియోజకవర్గ పర్యటన విజయవంతం చేయాలి





**శంకర్ పల్లి; జూన్ 18(స్వచ్ఛ తెలంగాణ)** జూన్ నెల 25వ తేదీన మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు చేవెళ్ల నియోజకవర్గం పర్యటనలు కార్యకర్తలు విజయవంతం చేయాలని రాష్ట్ర మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఇబ్రహీం పల్లి గేట్, అట్లాస్ లో చేవెళ్ల నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి కేటీఆర్ 25వ తేదీన నియోజకవర్గంలో జరిగే ఎస్ ఐ ఆర్ ఓట్ల నమోదు కార్యక్రమం విషయంలో కార్యకర్తలను జాగృతం చేస్తారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు నాగేంద్ర గౌడ్, కొంపల్లి అనంతరెడ్డి, ఆంజనేయులు, పట్లోళ్ల కృష్ణారెడ్డి, శంకర్ పల్లి మండల అధ్యక్షుడు జి గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు బద్దం శశిధర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు నాయక్, చేవెళ్ల నియోజకవర్గం ముఖ్య నాయకులు, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.